శ్రీ లక్ష్మీనారసింహ గ్రంథాలయము

13524

శ్రీరస్తు.

శ్రీపార్థసారధి శతకము.

శ్రీభద్రాచల సంస్థానాస్థాన పండితుండగు
శ్రీమత్తిరుమల కాండూరి వేంకట తిరుమలాచార్యులచేత
రచించబడినది.

1923 సం॥రం జనవరి 1 తేది

మంజువాణీ ముద్రాక్షరశాల, ఏలూరు.

అన్ని విధంబులం దీనిని బరిష్కృతి కృతిం గూర్చియు ప్రూఫ్ఁ సరిగ దిద్దియు శ్రమజేసిన మా మిత్రులగు బ్రహ్మశ్రీ కలువలపల్లి రంగనాధశాస్త్రి గారికిని దీనిని వ్రాయుటకు నన్ను మిక్కిలిగ ప్రోత్సాహపఱిచి అచ్చునకుఁ దగునటుల శ్రమపడి చక్కఁగ వ్రాసి యిచ్చిన మహారాజ శ్రీ మా మిత్రులగు తల్లాప్రగడ సుబ్బారావుగారికిని మిక్కిలి కృతజ్ఞుఁడను.

క. కాండూరి తిరుమలార్యుఁడు
పండిత జనులెల్లఁ జూచి, బళిరా యనుచున్
నిండు ముదంబున మెచ్చం
గొండొక శతకంబు నిదియె క్రొత్తగ సలిపెన్.

కలువలపల్లి రంగనాథశాస్త్రి,

ఏలూరు.

పీఠిక.

ఆర్యులారా

నేనింతకు ముందొక పద్యమేనియు నాంధ్రభాషలో రచియించి యెఱుంగను. కవిత్వ రచన కిదియె తొలి ప్రయత్నము. భగవద్గుణానుతి రూపముగ భక్తివివశాత్ముఁడనై యీ పార్థసారథి శతకమును వ్రాసితిని. ఛందోవ్యాకరణాదుల యందుఁగాని సమగ్రాంధ్రభాష యందుఁగాని పూర్ణ పాండితి గలవాఁడనుగాను గాన దోషజ్ఞులగు సుజనులిందలి దోషముల విడిచి గుణములను మాత్రమె గైకొనఁ గోరుచున్నాఁడను.

ఇట్లు,

శ్రీమత్తిరుమల కాండూరు వేంకటతిరుమలాచార్యులు.

శ్రీ రైనమః.

సీ. వేదవేదాంగాది విద్యా వనాళిమ
యారతుల్యులల కాందూరివారు
యజార్య దివ్యపీఠాధివాస పవిత్ర
ధీర శిష్యులల కాందూరివారు
శ్రీభాష్య విజ్ఞాన శేముషీరాజిత
సూరినుత్యులల కాందూరివారు
భగవద్విషయ ముఖ్యభవ్య కోశంబుల
నాదితేరిరల కాందూరివారు

గీ. అట్టి కాందూరి వంశమ్మునందవతరించె
నాదు జనకుండు, నిగమ మార్గానువర్తి
సకల శాస్త్ర పురాణ విజాత్మ పరుడు
చారుతర కీర్తి రాఘవాచార్య మూర్తి.

గీ. అమల సౌశీల్య, నీతిపథైకవృత్తి
ప్రథిత పతిభక్తిశీల, సద్భాగ్యరాశి
బుధవినుత కీర్తి, మత్పూర్వ పుణ్యరాశి
విమల గుణకదంబ, మదంబ, వేంకటాంబ.

క. ఆపుణ్య దంపతులకును
శ్రీపతి పద పద్మయుగళ సేవావ్రత దీ
క్షాపరులకు వందనమిడి
యీ పద్యశతంబు జెప్పనెంచితి భక్తిన్.

ఇట్లు,

శ్రీమత్తిరుమల కాందూరి వెంకట తిరుమలాచార్యులు,

ది 1—1—1922) గ్రంథకర్త

శనివారపుపేట

కృష్ణాజిల్లా.

శ్రీయైనమః.

పార్థసారథిశతకము

ఉ. శ్రీపరమాత్మ - సర్వగ, వశీకృతమాయ, సమస్తలోక ర
క్షాపరతంత్రచిత్త, నవకంజదళేక్షణ, చక్రహస్త, నా
నాపరమార్థదాయి, కరుణానిధి, పోషితభక్త, ఘోరసం
తాపభవాబ్ధికుంభభవ, తాపసవందిత పార్థసారథీ

చ. సరసతయజ్ఞమూర్తి గురుసన్మతిహార్యులు మెచ్చనింపుగా
వరమతి! జ్ఞానసారమును వాసిగనొప్ప ప్రమేయసారమున్
పరగరచించి పీఠమున భాసురమూర్తినిమించె నెవ్వఁడా
పరమగురూత్తముం దలఁతుభక్తిదలిర్పఁగఁ బార్థసారథీ. 2

ఉ. డెబ్బదినాల్గుపీఠముల ఠీవివహించిన యాత్మపీఠముం
బ్రబ్బఁగూర్మినిచ్చి నిజవంశ్యులఁ బ్రోచెనుయజ్ఞమూర్తియు
ట్లబ్బినయట్టియార్యులు మదన్వయజాతులు గానవారలన్
నిబ్బరమైన భక్తిమెయి నిచ్చలు గొల్చెదఁబార్థసారథీ. 3

ఉ. రాఘవదేశికోత్తముఁడు రామునిభక్తుఁడు నాదుతండ్రి నా
నాఘనశిష్యబృందహిత సవ్యసుధాసమవాక్యవేది పా
పౌఘవిదూరు, మజ్జనని యంచితవర్తన వెంకటాంబ, యా
నాఘనయుగ్మముం గొలుతు నవ్యయభక్తిని బార్థసారథీ. 4

చ. శతకముఁజెప్పఁబూనితిని శక్తియొకించుక, యాశజూడఁగా
నతిశయమయ్యెనీకరుణ నాదరమొప్పఁగఁ గూర్పఁ బంపుమీ
నతజనకల్పభూరుహమ! నాకిది నూతనయత్నమాటచే
నతివినయంబునం దెలియసమ్మతపల్కితిఁ బార్థసారథీ.

చ. సలలితచంపకంబులును సాధుజన స్తుత! యుత్పలంబులున్
సులభముగాఁగఁ గూర్చితగు సొంపుదలిర్పఁగఁ బాదపూజలన్
సలుపఁదలంచి సత్కృతిని సాధువుగా నొనరింపఁ బూనితిన్
లలితపదార్థసంపదల లాభము గూర్పుమి పార్థసారథీ. 6

చ. కవనము చెప్పఁగోరిగతి కాలపుఁ జింతలవీడి వేగమే
స్తవమును జేయఁ బూనితిని సత్కృప నాయెడఁ గూర్పరాఁగదే
కవనముఁ జెప్పి పూర్వమునఁ గాంక్షల నొందరె మూగవారు నీ
యువనిని గన్నులం గనరె! యంధులు నీదయఁ బార్థసారథీ. 7

ఉ. వీఁడొక యల్పపండితుఁడు వీఁడెపుడల్లగలేదు పద్యముల్
వ్రీడవహింపఁడీతఁడని యెంతగ నెంచకుమజ్ఞుఁడయ్యు దా
వేఁడుక విష్ణుచిత్తుఁడల వేదములెల్లఁ బఠింపలేదె యా
పోడిమి నీదిగాదె యటు బ్రోవుమి నన్నును బార్థసారథీ. 8

ఉ. కౌరవకోటియుం గినిసి కార్యము తోఁచుతఁ బాండవేయులన్
బోరఁగడంగఁ జింతిలి యమోఘశరంబులఁ గ్రిందవైచు నా
ఘోరవినాశభీతుఁడగు కోమలచిత్తునిఁ బార్థుఁ జూచి యిం
పారగ గీతలన్నుడివి యార్యునిఁ జేయవె పార్థసారథీ. 9

ఉ. యామునదేశికాహ్వయుఁడు యాదవసింహుని గీతనుండి యా
గామలు సర్వముం దెలియఁగాదగు ముప్పదిరెండు పద్యముల్
దాముదమారఁ జేసెను సుధాసమవాక్కుల సంగ్రహించి యా
కోమలపద్యభావమును గోరికఁ దెల్పవె బార్థసారథీ 10

ఉ. జ్ఞానముచేత ధర్మమున సర్వవిరక్తిని భక్తి లభ్యమౌ
దాననె లభ్యుఁడౌ హరి యథాస్థితి నంచును బల్కు గీత యా
దీనశరణ్యుఁడౌ హరి సుధీనుత! బ్రహ్మము నీవె గావె యో
దానవలోకభీకర యుదార దయాకర! పార్థసారథీ. 11

ఉ. జ్ఞానముఁగర్మమంచనెడి చక్కనినిష్ఠలుసంస్కృతంబులున్
మానుగయోగలక్ష్యములు, మానిగుణస్తుత! భక్తపాలకా!
మానకపూర్వషట్కమున మానసమందుఁదలంపుమంచు నా
త్మానుభవార్థసిద్ధికి నుదాత్తతఁబల్కవె పార్థసారథీ. 12

ఉ. జ్ఞానముచేతఁగర్మమున, సాధ్యముచక్కనిభక్తియోగ మ
ద్దాననెనీదుతత్త్వమవధానముఁజేయుగనొప్ప సర్వమున్
మానవలోకకల్పకమ! మధ్యమషట్కమునందు గీతలన్
గానముఁజేసితట్లు; ననుఁగావుమివేగమె పార్థసారథీ. 13

ఉ. మూడవషట్కమందు మనమున్ శమియింపఁగజెప్పినావు నీ
జాడలుజీవపద్ధతు లసాధ్యములౌ ప్రకృతిప్రవర్తనల్
జూడఁగఁబూర్వషట్కములఁ జూపనిజ్ఞానము భక్తిఁగర్మఁ గా
పాడఁదలంచిలోకమును వారిజలోచన పార్థసారథీ. 14

ఉ. ఆగతిమైత్రియుంగరుణ యాపయిధర్మమధర్మమున్ మహా
భాగుఁడుసవ్యసాచి గని బంధు వధంబునకోర్వలేక తా
నాగనిదుఃఖవేగమున నస్త్రములెల్లఁబరిత్యజింపఁగా
వేగమెగీతలందెలుపవే తొలుదొల్తను పార్థసారథీ. 15

చ. ఫలమునుగోరకుండఁ బరిపాటిగఁ గర్మము లాచరించినన్
దలపగనాత్మనిత్యమని తప్పకమానసమందు నిల్పినన్
అలరిన సాంఖ్యయోగమగు నంచును రెండవదానియందునన్
బలుకవెమోహశాంతికయి పార్థుని తోడుతఁబార్థసారథీ. 16

ఉ. లోకముఁగావఁగోరి, ఫలలోపముఁగాంచక, కర్మఁజేయుచున్
వీఁకగుణవ్రజంబుననో, విష్ణునియందునో, కర్తృభావమున్
బ్రాకటరీతినిల్పుమని భవ్యుఁడ! మూడవ దానియందునన్
నీకరుణాకటాక్షమునునింపుచుఁ బల్కితిపార్థసారథీ. 17

ఉ. మర్మములన్ని దెల్పుచును మాటలజాడను నీస్వభావమున్
కర్మము జ్ఞానరూపమని కర్మమునందలి భిన్నమార్గముల్
నిర్మలమైన జ్ఞానమున నిండినయట్టి మహత్త్వమున్ గతి
న్గార్మిఁ జతుర్థమందు సుమనోనుత ! దెల్పవె పార్థసారథీ. 18

ఉ. యోగముకర్మసంజ్ఞకమునానము శైఘ్ర్యము సౌఖ్యలభ్యముల్
భోగిశయానుఁ బొందఁ దగుబోధయుఁ గర్మలరీతి గొంతయున్
యోగిశరణ్యదర్శనము యోగికిఁ గల్గెడురీతి యంతయున్
బాగుగ మున్ను బల్కితివి పంచమమందునఁ బార్థసారథీ. 19

ఉ. ఆరవదానియందుఁ బరమాత్మనుజూడఁగ నభ్యసించుటల్
తీరుగనాలురీతుల సుధీవరుఁడై తగుయోగియుండుటల్
భోరునయోగసాధనము భోగము యోగుల గౌరవంబులున్
సారసనాభ ! పల్కితివి సాధువుఁగావఁగఁ బార్థసారథీ. 20

ఉ. జ్ఞానికిఁగల్గుగొప్పయు, స్వశక్తియు, దానిని మాయగప్పగాఁ
బూనినరీతియున్, శరణుఁబొందెడిమార్గము, భక్తిభేదముల్
మానుగబోధచేసితివి మాధవ! సప్తమమందు నెంతయో
భానుసహస్రతేజ! పరిపాలితసజ్జన! పార్థసారథీ. 21

ఉ. అరయఁగ మున్ను బల్కితివి యక్షరతత్త్వముఁగోరువానికిన్
శరణముఁబొందువానికిని శాశ్వతభూత్యభిలాషికిన్ ధరన్
విరివిగ గ్రాహ్యమున్ స్మృతియు వేద్యమునై తగు భావకోటికిన్
హరిహయవంద్య భేదగతి యష్టమమందునఁ బార్థసారథీ. 22

చ. నీదుమహావిభూతియును, నీదురూపవిడంబనంబునున్
నీదుపరత్వలక్షణము, నీప్రియులందునఁగల్గుగొప్పయున్
నీదగుభక్తియోగమును, నిశ్చయమొప్పఁగఁ జెప్పినావుగా
నాదటతొమ్మిదింట నమరావళిసన్నుత పార్థసారథీ. 23

చ. దశమమునందుఁ బల్కితివి తద్దయుఁ బ్రేమగ మంత వింతగా
వశముగ మంచువాకమున భక్తులు శాశ్వతసంపదంచు నెంతయున్
విశదముగాఁగఁ జెప్పితివి నీకును భక్తి జనింప వర్ధిలన్
పశుపతిముఖ్యవంద్య వరపద్మపరాత్పర పార్థసారథీ. 24

ఉ. వేదనదర్శనాప్తులకు వేగమ భక్తి యుపాయమంచు నీ
వాదర మొప్పఁ బల్కితి వహాహా పదొకొండవదానియందు నా
మోదముతోడఁ బార్థునకు మోహము జెందని దివ్యచక్షువున్
గాదనకిచ్చి కాచితివి కంజవిలోచన పార్థసారథీ. 25

ఉ. ద్వాదశమందుఁ బల్కితివి తానకభక్తునియందుఁ బ్రీతియు
త్స్యాదరమాత్మనిష్ఠయు మహాగుణరీతులు శ్రేష్ఠభక్తి నా
మోదర ! భక్త్యుపాయమును మూఢులు సైతమొప్పునట్లుగా
యాదవవంశభూషణ ! దయాకర ! మాధవ పార్థసారథీ. 26

ఉ. ఆరయ మేనిరూపు మతి యాత్మను బొందఁగ నొప్పు హేతువున్
మీఱి యయాత్మశోధనము మిక్కిలి యాత్మకు బంధహేతువున్
వారనిసద్వివేకమును వాసిగఁ బల్కితి వాక్యమెచ్చ సం
భోరుహపత్రనేత్ర ! పదుమూడవదానను పార్థసారథీ. 27

చ. గొనములు బంధహేతువులు గూడినబంధవిముక్తి హేతువుల్
గొనములకుప్రభావమును గొప్పగతిత్రయమున్ రమేశ టం
చనయము బల్కితుండి పది యేడవమునగాఁ జతుర్దశంబునన్
వననిధిశాయి ! సజ్జనమనస్సుభాగ్యమ ! పార్థసారథీ. 28

చ. ప్రకృతివశంబునన్ ద్వివిధభంగుల చేతను బొప్పియుండవే
వికృతియులేక సాఖ్యమును బొందగువ్యాప్తి యుఁగ ప్రభావమున్
ప్రకృతిగ నుండునే విధము బంచదశంబునఁ బల్కినావు నా
సుకృతము దానఁ బండెఁగద సూరిజనస్తుత ! పార్థసారథీ 29

ఉ. దేవతలైరి శాస్త్రములఁ దేజముతోడుత నమ్మియుండుటన్
దేవవిరోధులైరి, నిజతేజమునమ్మచు శాస్త్రహీనులై
కావున శాస్త్రవశ్యతయె కల్గినఁ గల్గును షోడశంబులన్
దానకభక్తిసంపదలు తథ్యముఁ బల్కితి పార్థసారథీ. 30

చ. అనయము నాసురంబనఁగ నయ్యెనుగర్మము శాస్త్రహీనమై
సనయము దైవతంబనఁగ నయ్యెనుగర్మము శాస్త్రసిద్ధమై
వినయముతోడ శాస్త్రహిత విశ్రుతకర్మగుణత్రయంబు సు
జనులలరంగఁ బల్కితివి సప్తదశంబునఁ బార్థసారథీ 31

చ సతతము సత్త్వమొక్కటియె సాధులకాశ్రయణీయమయ్యె నా
పతితులఁ గాచు దేవుఁడె యపారకృపానిధి సర్వకర్త స
మ్మతి కృతకర్మలన్ ఫలము మానసమునఁ గోరకుంటయే
హితవని దెప్పనే తుది నహీనకృపానిధి పార్థసారథీ. 32

చ. తపమును తీర్థయజ్ఞములు దానముఁ జేయుట కర్మయోగమౌఁ
జపలతమాన్పి చిత్తమును సాధ్యముఁ జేయుచు నాత్మచింతనం
బపరిమితానురక్తి సతతాచరణంబున జ్ఞానయోగమౌ
విపులదయాంతరంగ బుధబృందసురద్రుమ పార్థసారథీ. 33

చ. పరునినతిప్రియంబునను బట్టి నుతించుచు సత్ప్రవృత్తితోఁ
బరగినభక్తియోగమునఁ బద్మదళేక్షణ యెంచిచూడనీ
పరమపవిత్రయోగములు పల్మరుకూడికనొందుచుండు నో
పరమదయాసముద్ర! పరిపాలితసేవక! పార్థసారథీ. 34

చ. కరివరదున్ భజింపఁదగు కర్మములు నిత్యనిమిత్తసంజ్ఞలం
బరగుచు మూఁడుయోగములఁ బల్మరుఁ గూడికనొందుచుండెడున్
వరుసను మూఁడుయోగములు వాసిగనాత్మను జూచువారికై
పరమసుసాధనంబులగుఁ బద్మదళేక్షణ పార్థసారథీ. 35

చ. నిరసనఁ జేసి యజ్ఞతను నిత్యపరానుగమై విశుద్ధమై
పరగిన యాత్మదర్శనముఁ బల్మరుఁ జేయుచు భక్తియుక్తుఁడై
వరలినవాఁడె నీదయకుఁ బాత్రుఁ డగువాఁడని భక్తి యెప్పుడో
దరికొని దెచ్చి నీకడకుఁ దార్చును మాధవ ! పార్థసారథీ. 36

ఉ. సంపదఁ గోరువారలకు సంపదలిచ్చును భక్తియోగమే
సొంపుగ మోక్షకామికిని సోలక యిచ్చును మూఁడు యోగముల్
ఇంపుగ మోక్షమున్ మిగుల నిష్టము నిశ్చలచిత్తవృత్తి యా
కంపములేని యోగములఁ గామితదాయక పార్థసారథీ. 37

చ. పరుని భజించుటొక్కటియె భవ్యముగాఁగను గోరి నిత్యమున్
పరమవిపత్పరంపరలు పల్మరుఁ గల్గిన లక్ష్యపెట్టకే
కరణినిగాసి తత్పదముఁ గాంచఁగఁ గోరెడు వానికెప్పుడున్
కరముహితంబుగార్చెదవుగా జగదీశ్వర పార్థసారథీ. 38

చ. పరుసకనీనుఁడై పరగు భవ్యతరాత్మకు డెల్లయుష్పద
త్పరమపి యోగ యోగములవశ్యము బాధకసాధకంబులై
పరగుచునుండ నన్యమును భక్తినిఁ గొల్వక నిత్యసక్తుఁడై
పరమసుజ్ఞానయోగమున భవ్యుఁడనందగుఁ బార్థసారథీ. 39

చ. పరముని భావమందునిచి పల్మరు సేవలఁ జేయుచుండియుం
బరులకు బోధచేయుచును బాగుగ వందన కీర్తనాదులన్
తలఁచుచుఁ బొంది జ్ఞానమును దద్గతచిత్తమతిక్రియాసుఁడై
యరిమురిలేక యెల్లపుడు నర్చనఁ జేయును బార్థసారథీ. 40

చ. విహితములైన కర్మలను విశ్రుత పద్ధతిఁ జేయఁగావలెన్
అహివరతల్పశాయి పదమందున భక్తిని నిల్పఁగావలెన్
ఇహపరభీతివీడి పరమేశ్వరుఁ డొక్కఁడె సాధనంబుగా
నిహమున సంస్మరింపవలె నీశ ! రమేశ్వర ! పార్థసారథీ. 41

వ ఇతరులఁగొల్వఁబోక నిను నీశ్వరుమిక్కిలి నమ్మికొల్చి నీ
వితరణమెట్టిదైన మదిచింతిగవల్గక తృప్తినొందుచున్
సతతపుదాస్యవర్తనము సద్గతి యంచుఁ దలంచియుండినం
బతితుఁడైనఁ బ్రోతువని పల్కితి గీతలఁ బార్థసారథీ. 42

ఉ. శ్రీమున దేశికాహ్వయుఁడు యాదవసింహుని గీతనుండి నా
నామహితార్థ బోధలను నాదెముగాగను జేసి యుండెనే
నామహితార్థబోధలను నాగదసన్నుతపల్కు నేర్తు నే
తామరసాక్ష! కొంచమిటు తత్కృపఁ దెల్పితిఁ బార్థసారథీ. 43

ఉ. శ్రీమదనంతకోటి సరసీరుహనాభ భవాండజాలముల్
వేమరుఁ బుట్టుచున్ లయము వేగను కాంచుచు వృద్ధినొందుచున్
నీమహనీయవీక్షణ విచిత్రసుశక్తిఁ జెలంగియుండు నీ
నామము ముక్తిదాయకము నాకు శరణ్యము పార్థసారథీ 44

చ. వినుతియొనర్తు మత్స్యమును విశ్రుతకూర్మమునున్ వరాహమున్
ఘనసరసింహ వామనుల గట్టిగ మున్ భృగురామరూపునున్
గనఁదగు బౌద్ధరూపమును గల్కిని భక్తజనావనప్రియున్
మునిజనవంద్యపాదులను మోదముతో నుతింతుఁ బార్థసారథీ 45

చ. సిరియును, సంతతిన్, యశము, శీలము, ధైర్యము, నాయువున్, సుధీ
వరులు నుతించువిద్య, పరివారము, దారసుఖంబు, సత్యవా
గ్గరిమయుఁ గావ్యకల్పనయుఁ, గాంతియుఁ, దుష్టియుఁ బుష్టియున్ భవ
త్పరిజనసేవ, తత్త్వపరిపాటియుఁ గూర్పుమి! పార్థసారథీ 46

ఉ. మానసపద్మమెత్తి మతిమంతులమన్ననఁ గాంచి పుత్ర సం
తానమునొంది, పుత్త్రికలఁ దత్సమశీలురకిచ్చి, మెచ్చి, స
న్న్యాసమునొందిరి సత్సుధల మానసమందునఁ దృప్తిలేక నీ
యాన భవత్పదాబ్జములకై తిని దాసుఁడఁ బార్థసారథీ. 47

ఉ. భారతరాజ్యకర్తలు విభాసురమూర్తులు పార్థివోత్తముల్
కారణజన్ములై పరమ కారుణికుల్ బలరామకృష్ణులున్
సారవిదగ్రగణ్యులగు సాత్వతముఖ్యులు సాత్వికాగ్రణుల్
యేరియెఱుంగఁజెప్పు మెటకేగిరివారలు పార్థసారథీ. 48

ఉ. ఓనలినాక్ష నీభజన మోపికఁ జేసెద భక్తియోగ సం
ధానవిశుద్ధసద్గురుసుధా మధురాంచితవాక్యజాత వి
జ్ఞానవివేకతోయమ్ముల జాతిగుణాదిక గర్వపంకతన్
మానము శాంతియున్ గరుణ మైత్రియుఁ గూర్చుమి పార్థసారథీ.

ఉ. కానకుఁ బోవనేల, కలికాలపుయజ్ఞములేల, చేయఁగా
మౌనముఁ బూననేల, యిఁక మాయలు సేయఁగఁ బోవనేల కో
మానమదాపహారి ద్వయమంత్రము నాకొనఁగూడె దాని మ
న్మానసపద్మసీమ మననంబొనరింతును బార్థసారథీ. 50

ఉ. నాకముఁ గోరలేదు, ధననాథుని లోకముఁ గోరలేదు, నా
నాకమనీయసంపదలనారతమిమ్మని వేఁడలేదు, నే
నేకరితింపుఁ గోరికల నెప్పుడుఁ గోరను, గోరుకొందుఁగా
నీకరుణాకటాక్షమును నీపదభక్తియుఁ బార్థసారథీ. 51

చ. కలుషములెల్లఁ బోనడఁచు కావ్యములందగురీతి సత్కృతుల్
సలుపుటఁ జేసి వారు గమనస్మృతి పాత్రములై చెలంగిరా
బలుమెనగాంగ్లపు దొర్కిన సుపద్ధతులం జవిఁజూచియెల్లరున్
సలిపినమాడ్కి నేనివుడు సల్పఁగనెంచితిఁ బార్థసారథీ. 52

ఉ. పుట్టినదాది నీభజనఁబూనికఁ జేసినవాఁడఁగాను, నా
పుట్టుకలెన్ని యోకడచిపోయెను బుణ్యముఁ జేయలేదు కాఁ
బట్టియె విద్యలేదు సమభావము చిత్తమునందులేదు నేఁ
బట్టితి నీపదాబ్జములఁ బాయక కావుము పార్థసారథీ. 53

ఉ. లోకులుదన్నుఁగానరని లోచనయుగ్మముమూసి పిల్లి పా
లాఁకలి దీరఁగ్రోలుఁగద, యాగతిఁజేసితిఁ బాపపుంజముల్
నీకనుబ్రామనెంచితిని నీటుగనాకది సాగలేదు రా
వేకరుణింపవే శరణువేఁడెదఁగావవె పార్థసారథీ. 54

చ ధనముగడింతు, ధర్మమును దప్పకచేయుదుఁ బొట్టనిండఁగా
దినుదు, సహించిపెట్టుమను దిన్నసుఖంబిటఁగల్గుఁ, బెట్టగా
ననుపమపుణ్యలోకసుఖమబ్బును, దానని సాధుసంగతిన్
మునినగువాఁడదాఁగను మోక్షముఁబొందుదుఁబార్థసారథీ 55

చ. ధనముగడింపఁగామఱఁగి తప్పడుత్రోవలఁ జాలద్రొక్కితిన్
మనము సుఖింపఁగామఱఁగి మానినికన్నులసన్నఁబోయితిన్
గనులుసుఖింపఁగా మఱఁగికంటెననేక విచిత్రవస్తువుల్
నినునెపుడెందలంప, ననునీవెటు ప్రోతువొ, పార్థసారథీ. 56

చ. జగమొకనాటకంబచటఁ జక్కఁగనుండ ననేకపాత్రముల్
సొగసుగనొక్కపాత్ర మొకసొంపునుజూపమఱొక్కపాత్రమిం
పుగఁదనచర్యఁజూపుఁగద పూర్వచరిత్రల నాట్యపద్ధతిన్
దగినగతిం గనందగును దంత్రమునీయది పార్థసారథీ. 57

చ. జగమొకనాటకంబచటఁ జక్కనిపాత్రము జీవకోటి నీ
సొగసగుమాయ యేతెరయుసూత్రమునీయది సాధుబృందమే
మొగనగజూచువారు కథలింపుగఁగొల్పెను లోకవృత్తు లె
న్నఁగనెటదీనికిన్ సమమునాకును దోఁపదు పార్థసారథీ 58

చ. శనియును గురుండు రాహువును జాలరిష్ఠమునందు నుంటచే
మనమున భీతికల్గె నెటుమానముఁ బ్రాణముఁ గావనంచి, నో
యనిశముభక్తిఁగొల్చెద శివాబ్జభవాదిశరణ్యమైన నీ
యని తరలభ్యపాదయుగమవ్యయ కావుమి, పార్థసారథీ. 59

ఉ. స్నానము, సంధ్యయున్, జపముసజ్జనసేవయు, సత్యమాటల్
దానముఁ దీర్ఘసేవనముఁ దత్త్వవివేకవిశుద్ధచిత్తమున్
జ్ఞానవిశేషజీవనము, సద్గురుపాదసరోజసేవయున్
నేనొనరింపలేదెవుడు నిక్కము కావుమి, పార్థసారథీ. 60

ఉ. ఈశుఁడుగల్గునొక్కరుఁడె యీజగమంతయుమిధ్య,మాయయుం
దీశుఁడుసంక్రమించుటయె యీజగమీయదిజీవకోటి యం
చీశునిఁప్రావు తత్త్వమసి హృద్యతమోక్తి విమర్శనంబు చే
వాసిగఁజేరు జీవుఁడనిపల్కు రభేదులు పార్థసారథీ. 61

ఉ. ఎయ్యెడనుండిజీవుఁ డిటకేగతివచ్చెనొ, యెడకేఁగునో
యెయ్యదిమాయయో మఱియునెట్టిది యీశ్వరజీవభేదమో
యెయ్యదికర్మమూలమొకొ యెట్టిది దాస్యవిభుత్వహేతువో
యయ్యదిభిన్నభిన్నముగ నార్యులుపల్కిరి పార్థసారథీ. 62

చ. కలిమియు లేమియున్ మిగులఁ గర్మవశంబునఁగల్గుచుండగాఁ
దెలివియుఁ దెల్విలేమియుని తెంపరులెంతురు మూఢచిత్తులై
బలియుఁడు ధర్మరాజు మును బన్నములందుచు బిచ్చమెత్తఁడే
నలుఁడును గష్టముల్ పడఁడె నారదసన్నుత పార్థసారథీ. 63

చ. కలిమియు లేమియున్ నిజముకావడికుండలులెక్కబాముగం
గలిగినకర్మపుంజములె కారణమందురు పెద్దలందఱున్
కలిగిన లేకయుండినను గాసినిబొందరు పండితోత్తముల్
నళినదళాయతాక్ష కరుణన్ ననుఁగావుమి పార్థసారథీ 64

చ. కలిగినదానిలోపలనె కారుణికత్వము తోడ వేగమే
ఫలమొ,సుమంబొ,తోయములొ,పత్త్రమొ,భక్తినిబెట్టగావలెన్
ఫలమును గోరకుండగనె భవ్యతమంబగు వైదికక్రియల్
సలుపఁగ శ్రద్ధఁబూనవలె సాధుజనస్తుత పార్థసారథీ 65

చ. ఒకరికినిచ్చుచోట నిదియొప్పదు కొంచెమటంచుఁ గుందఁగా
నొకరెవరైన నిచ్చునెడ నొప్పగ గొప్పయటంచు నెంచఁగాఁ
గకపికగాని చిత్తమున గర్వము నెయ్యెడఁ బొందకుండగా
సకలశరణ్య! చేయఁగదె చయ్యనఁ గూరిమిఁ బార్థసారథీ. 66

ఉ. సిన్నటకేయి నాకలను నీరజలోచన గున్నపొన్నపై
సన్నిహాన్న దుష్వ్రలువ జానుగఁదాల్చిన చిన్నికృష్ణునా
యున్నులమిన్నలై తగు వ్రజాంబుజనేత్రిలు గొల్చుచుండగాఁ
గన్నులఁజూచినాడఁజుమి కారుణికాగ్రణి పార్థసారథీ. 67

ఉ. పల్లవకోమలాంబులగు పాణులవేణువు నోటనుంచినా
యుల్లముపల్లవింపఁ గడునుత్తమగానముఁ జేయుచుం గనన్
ఫుల్లసరోజనేత్రుఁడగు పుణ్యుఁడు బాలుఁడు నల్లవాఁడునన్
జల్లనిచూపులన్ననుచుఁ జక్కఁగఁగన్పడెఁ బార్థసారథీ. 68

ఉ. భక్తియొసంగుసంపద సపాటముగా గనుగోరువారికిన్
భక్తియొసంగుముక్తి నిరపాయసుఖంబును గోరువారికే
సక్తిని బొందకెప్పుడును సంతతమున్ననుచుండు దాస్యమే
ముక్తికి మూలభూతము ముముక్షుజనస్తుత పార్థసారథీ. 69

ఉ. అన్యులఁజేరఁబోక నినుసంతముగానని దాస్యవృత్తిచే
మాన్యులుప్రీతిపూర్వము గమానసమందున సంస్మరించుచున్
దైన్యము వీడి నీపదముఁ దధ్యముగాఁగనుఁ గొందురందుపై
స్తన్యముఁ గ్రోలఁ బోవరిఁకఁ జన్మములెత్తుచుఁ బార్థసారథీ, 70

ఉ. రాబడికన్నఁ గర్చులెనగా సరిరెట్టికి రెట్టియయ్యెఁగా
రాబడిలేక బిడ్డలను రాయిడిఁ బెట్టుచునున్నవాఁడనే
నీబడినైతి, డబ్బుగడియింపఁగ నప్పులు హెచ్చిపోయె నీ
కేటికిమైన ప్రేమసన నేఁగ నెంచెదో, పార్థసారథీ. 71

ఉ. నీకుశరణ్యులెంచఁగఁ గనీసము లక్షలుకోటులుంటనా
వాకబదేలనీకు, సిరివాకబుసేయును దల్లియాటచే
నాకరుణాంబురాశి, గుణునాదరమొప్పఁగ నీకుఁజెప్పినన్
నాకథవిన్ననీకుఁ గృపనామెడఁ గల్గదె, పార్థసారథీ. 72

ఉ. నీదగురూపమెట్టిదొకొ నీదగుదాసుని రూపమెట్టిదో
నీదరిఁజేరకుండుటకు నీరజలోచన హేతువెద్దియో
నీదరిఁజేరుటా వెదియొ నీదరిఁజేరిన నేమిగల్గునో
నీదయఁ గోరునాకిపుడు నిక్కముఁబల్కుమి పార్థసారథీ 73

ఉ. ఎచ్చటఁజూడఁ గల్గుదువొ, యెచ్చటఁబూజలుసేయఁగందునో
యెచ్చటనీదువాసమొకొ, యెట్టిదిరూపము, యేదిమార్గమో
యెచ్చట నున్నఁగాంచెదవొ, యేటికిఁ నివ్విడనాడియుంటివో
యచ్చపుఁబేర్మినాకు నిపుడచ్యుత తెల్పుమి పార్థసారథీ 74

ఉ. సాధులసేవఁజేయఁగనె, సస్మృతినిచ్చునటంచుఁ బరేశునిన్
సాధుగురూపదేశమునఁ జక్కఁగఁ జేరుచునాత్మవంతుఁడై
శోధితభక్తికర్మచయశోభితుఁడై శరణంబుఁజొచ్చి మా
మాధురకున్దొలంగి సుఖమయ్యెడు నీదయఁ బార్థసారథీ.75

చ. నరకములెన్నిగల్గినను నాదురితంబులె హెచ్చియుండగాఁ
గరమరుదైన జన్మములఁగల్పనజేసి కర్మశేషమే
పరగఁదనర్చుచుండఁగను బాపురె కారణమేమిలేకనీ
వరుదుగఁగావనెంతువు మహాద్భుత మియ్యది,పార్థసారథీ 76

చ. నరకములెంచి చూచినను నాదురితంబులె హెచ్చియుండెఁగా
కరమరుదైన జన్మములఁగాంచి మిక్కిలి కర్మశేషమే
పరగఁదనర్చుచుండెఁగదపాపము వాయు తెఱంగులేమనీ
కరుణయొగాని వేరుగతిఁగానను గావవె పార్థసారథీ 77

చ. [illegible]రపతిగా[illegible] నరనాథ నివాసము వేఁడబోవ, శ్రీ
[illegible] సత్యలోకము ను గల్గఁజేయు మటంచుఁగోర, నీ
[illegible] పసమున్ [illegible] భవ్యము [illegible]చుఁగోరుదున్
సరసిజనాభ నీచరణసన్నిధిఁ జేయుమి, పార్థసారథీ 78

చ. వరు[illegible] బ్బడి చి[illegible]ట, యతిసాహసంబునన్
దురితములన్ని యు[illegible]గుల [illegible]డనై యొనరింపఁబోవుట
[illegible] వింతగ దూ[illegible]లంగ[illegible]చుట
[illegible] నాకిలుగా [illegible], నను బార్థసారథీ. 79

ఉ. చేసిన [illegible]పములెౕ చెప్పి[illegible] యుఁగల్లమాటచే
[illegible] సాహసంబులను మొన్న నుని[illegible] కూడఁ జేసితిన్
[illegible] మాటల నాశ్రయించితిన్
[illegible] జేయవె, పార్థసారథీ 80

చ. సుతు[illegible] పుత్రికలు, సోదరవర్గము, బంధుకోటియున్
[illegible] నాకిపుడింతురా
సుతు[illegible] పుత్రికలు, సోదరవర్గము, బంధుకోటియున్
హితవ్రదో[illegible] ధనుల హేళనఁ జేతురు, పార్థసారథీ॥ 81

చ. సుతు[illegible] పుత్రికలు, సోదరవర్గము, బంధుకోటియున్
[illegible]రము[illegible] సాహసవృత్తిని, సర్వభంగులన్
[illegible]మూని, దూరుదురు హేళనఁ జేయుచుఁ బల్కరింపనీ
గతిక[illegible]హీ[illegible]ణమాఁగద పార్థసారథీ॥ 82

చ. సుతులును నేను దారయును [illegible] పుదలం[illegible]క సాహసంబునన్
స[illegible]రముల నల్పుచుఁ గోరుచు నుందు మేటికో
మతిఁ బ్రికి[illegible]నిమానుగ హేతువు[illegible]చలేను నీ
[illegible] నా[illegible]గను, పార్థసారథీ॥ 83

ఉ. ఆడినమాటలొక్కపుడు నద్భుతమొప్పఁగసాగఁజేయరే,
గూడినవాఁడె, యొక్కపుడు కూళల మాయకులో[illegible], పోయెడన్
మాడకు గల్గువాఁడె, మటుమాయలలోఁ బ[illegible] వ్యర్థమున్
పాడిమొనర్మలంచు, [illegible] పార్థసారథీ॥ 84

ఉ. ఆడినమాటసాగునని, [illegible]సౌఖ్యముఁ [illegible]మున్న్యులన్
పాడగునట్లు బాధలకుఁ బాల్పడఁ జేసెదరేల మూర్ఖ[illegible]
నేఁడో మఱెప్పుడో చనును [illegible]లోకమునందు, [illegible]డే
తాడిన దమ్ము [illegible]దన్నడఁ [illegible] పార్థసారథీ. 85

చ. అనుపమవేదశాస్త్రపఠనాతిశయంబుగ [illegible]
చనిశము గష్టలె జనము లద్భుతమొ[illegible] నా
కనువుగ [illegible] నాదరమొప్పఁగఁ [illegible]
తిని బరుఁగోల్పుడబ్బునకుఁ [illegible] పార్థసారథీ. 86

చ. అను[illegible]మపూర్వపుణ్యమున సద్భుత[illegible] మనికి
ఘనమగుభక్తిగల్గెనఁట [illegible]బులున్
జనువుసఁజిక్కఁ బెట్ట[illegible] జిక్కులిగించెలు [illegible]
గనసగు[illegible]య్య! [illegible] పార్థసారథీ. 87

చ. గురువులనాశ్రయించితిని గూరిమినొప్పఁగ [illegible]
మఱపులు లేక భజన మానసమందు [illegible]
గరుణను గావనెంచితివి గల్గును నాకిఁక [illegible]
బరమపదంబునందుఁ బసపాట [illegible] పార్థసారథీ. 88

ఉ. తుచ్ఛసుతుచ్ఛ[illegible]
పల్లరియేలఁ జేసెద [illegible]
పల్లభ, సద్ద[illegible], [illegible]
నిల్లులుకంగఁ బంధువగునే [illegible] పార్థసారథీ. 89

చ. మదనునుమానమీర్ష్యయును మానని మన్మథమత్సరంబునుం
బదపదయుంచు గొంటు టను బాపములెన్నియొ, చేసినాడ, నా
యెదుటను మాన్పఁగల్గు నియమోదయుఁ డవ్వల నూడనేల నీ
పదములఁ జూపు మన్యగతిఁ బాపుఁడనయ్యెదఁ బార్థసారథీ. 90

చ. పొదలెడు భక్తకోటులను బ్రోచెడు నీపదముల్ స్మరించితిన్
మదమడిసి నీమంత్రముఁ గ్రమ్మఱఁ బాటఁ జిత్తమునఁ జపించితిన్
మఱిదయ లేదటంచుఁ బలుమారును దూఱితి నిన్నుఁ గోపినై
వదలఁగఁ బోకు నన్ను సుతునై ఖరిఁ జూడుమి పార్థసారథీ 91

చ. జలనిధులెల్లఁ బూడ్చెదవు, చన్యునభూమిని సాగరంబుగా
జలమునఁ జేయఁజాలుదువు, జాలక మేరువుఁ బిండిగొట్టఁగాఁ
దలఁచెదవేని జేసెదవు తప్పక ధూళి శైలరాజమున్
సులభముగా నొనర్చెదవు, సూరిజనస్తుత పార్థసారథీ. 92

చ. తలఁపఁగఁ బార్వ్యలిక్కడను దధ్యము గొప్పగనుండి రెందఱో
కలకలనవ్వఁగాఁ బ్రజలు కాలముఁ బుచ్చుచునుంటి నెట్లనో
అలఘులు నమ్మి సంగసెనె యుల్లనఁ గట్టెలనమ్మినట్టు లీ
యిలనెపుడెంతవారును వహింపరె, దైన్యముఁ బార్థసారథీ. 93

చ. తరములు నాఱు విప్పటికి దాటెఁ గనుంగొన, నిప్పురంబునన్
తరతమభావముల్ తెలియఁ దప్పక చెప్పెడి పెద్దలిప్పుడున్
బరగుచునున్నవారుగద పావనమూర్తులు నాదు జాతలన్
గరిమ ముఖ్క్ష్యఁ జూచి, నను గావుమి, వేగమె, పార్థసారథీ 94

ఉ. ఎన్నిభవంబులెత్తితినొ, యెన్నికుకర్మలఁ జేసియుంటినో
యెన్నిదురంతయాతనల నెంతటికష్టములందియుంటినో
యెన్నఁడు దీనికంత మొకొ, యెన్నఁడు నీదయ నందువాఁడనో
తిన్నగఁ దెల్పి, కావునను, దీనుఁడ వేఁడెదఁ బార్థసారథీ. 95

ఉ. రోసమిదేల, నాయడను రోళ్ళను రోకళులంగ మహాజనుల్
బాసలుజేసిపాడెదరు వడ్లుగఁ జెదవంచు ధీరతన్
దాసునిఁగావవేమిటికిఁ దప్పులనెంచుచుఁ గావకున్నచో
వాసియు వన్నెయుం బ్రభువు వర్తిలునే యికఁ బార్థసారథీ. 96

ఉ. తెల్లనకేమిబోధమగుఁ దెల్పను సాగుణాగుణంబులన్
గ్రుడ్డికి నేమిజూడనగుఁ గోమలవస్తుల సొష్టవంబులన్
దుడ్డునకేగతిం బలియు దుస్సహతాడనపీడనంబులన్
ఒడ్డునఁ గూల్చు నేలుటకు నోపికలెక్కడ, పార్థసారథీ. 97

చ. వితరణశాలియైన యనుపేరునఁ బాల్యసఖుండు గాన నీ
వితతవిచారము ల్విడిచియేగుచు కృష్ణునిఁ జూడ వచ్చుఁ ద
త్సతి, హితవాక్యము ల్దెలుప సాధుజనస్తుతుఁడౌ కుచేలుఁడున్
గతియనిచేరఁ గాచితివి కావుమి నన్నును, పార్థసారథీ 98

చ. పరమపవిత్రమైనదరు పాదయుగంబును దాకినన్
గరకుశిలాకృతిం గొల్చెదను గల్గఁజేసిన జన్మలోటులన్
నరకములందు నిల్పెదను నన్నికనీవు నిభంగిఁ జూచినన్
గఱువులు పెక్కుగల్గినను గల్పములందును బార్థసారథీ 99

చ. కరుణయుఁ గల్గునెప్పటికో, కాచెదవంచు మనన్న దీనుఁడన్
త్వరపడ నేమిలాభమగుఁ దాదృశులన్యులు లేరు గావునన్
పరులను వేఁడఁబోవ, నినుఁ బల్మరు వేఁడుచునుందు నిచ్చలున్
నరనుత నీదుచిత్తమిక నాయదభాగ్యము పార్థసారథీ. 100

ఉ. బిడ్డలఁగంటిఁ బల్వురను బిడ్డల పొట్టకుఁ బాటుపడ్డయున్
దొడ్డగఁ బెట్టలేక పలుత్రోవలఁ ద్రొక్కితినయ్య నేను నా
గ్రుడ్డిదగవ్వయొక్కటియుఁ గూడఁ లభింపఁగ లేదు నేటికే
యడ్డులులేని నీదయనె యార్జనఁ జేసితిఁ బార్థసారథీ. 101

చ. అలుకులులేక క్రమ్మఱదంబరభూతము మాట కౌముదీ
బలములులేక నానెదకు పంకజనాభ గుణవ్రజమ్ముఁ
బలవడి గాదు గాని సురచ్యుతశక్తికిఁ బోలునట్టు నే
సరుచు నెట్లనో పరిశుద్ధపు, చేసెదఁ బార్థసారథీ 102

చ. మునులును వేదముల్ బ్రహ్మలుఁ బు మోదముతోఁ జత నీదువర్ణనల్
పనివడి జేయుచుంతె పరిప్రాభవశక్తులు వారు గావునన్
మనుజుఁడ, నల్పుఁడన్, ఖలుఁడ మందమనీషుఁడ, నెట్లు నీస్తుతిన్
మనమునఁ దింగఁజాలుదును మానక ప్రోవుము, పార్థసారథీ 103

చ. మనమును పరప్రవృత్తులను మానక చేయుఁగఁ గోరుచుండఁగా
ననువుగఁ జూచి హాస్యముగ నుయ్యల నిత్యము లాఁగఁ గోరఁగా
విషయముతోఁ బ్రబోధములు నేర్వఁగ గేహముఁ జేర, నెంచఁగాఁ
గనలుగ నున్నఁ గొంటెవురు గాంతల లీలలఁ బార్థసారథీ 104

చ. మనము సదా స్మరించితినము మానకి చేయుచునుండు నెప్పుడే
ననువుగ హాస్యయుగ్మమున నార్యులసేవ యొనర్చుచుండెదన్
విసయముతోడఁ బాదముల వేగము చేరుము దేవళంబుగన్
గనులసిరంతరంబు నినుఁ గాంచఁదలంచెద, బార్థసారథీ. 105

చ. కమలయు శంఖచక్రములుఁ గాంచనచేలముఁ గౌస్తుభంబునుం
విమలతులఁ గూల్చుశార్ఙ్గమును వేదము తార్క్ష్యుఁడు నందకంబునుం
కమలజముఖ్యులుఁ గొలువఁగన్నులవిందగు వానినీశునిన్
సుమశరసుందరాకృతినిఁ జూడఁగఁ గోరితిఁ బార్థసారథీ॥ 106

ఉ. తల్లియుఁ దండ్రియుంగల రెదైవమ! నీకుఁ గులంబు గల్గెనే
తల్లియుఁ దండ్రియుం గలరు తథ్యము నాకుఁ గులంబు గల్గునీ
పల్లికలల్లఁ బోకు సుతులల్లిన లోకులు మెచ్చఁబోరు నీ
కల్లనిజంబు లేర్పడఁగఁ గట్టిగఁ బల్కుమి పార్థసారథీ. 107

చ. కమలయె, కన్నతల్లి, వరకాంతయు చేలుఁడవీవె, తండ్రివా
కమలజముఖ్యసోదరులు కారు మొరాబలగంబు, జూడనా
గమనిచయంబె, విద్యయు జగంబులె రాజనిభూములౌను నీ
యమలపదారవిందములె యాశ్రమభూములు, పార్థసారథీ. 108

ఉ. ఎప్పుడు తల్లిగర్భమున నేడఁ యించితిఁ, గర్మపాశము
ల్లప్పుడె. నన్నుఁజుట్టుకొని యన్యభవశక్తి నిజేచ్ఛచొప్పునన్
ద్రిప్పులు పెట్టుచుండె నవి, తీరని నాగశరంబులౌచు, నీ
వొప్పుగఁ దార్క్ష్యసంగతి, పురుషోత్తమ, కావవె పార్థసారథీ. 10)

ఉ. నైజపథంబు పోక, భువనైకపునీమాయకు, లొంగిపోయి నీ
యోజ మొ, లేకపోయి, బహుయోనులఁ గర్మములన్ జనించి, నా
నా జనసంగతిం గనుచు నాకనికనేక నా, యంతమున్
నాడును దోచకుంట నెటువాపుదువో, ననుఁ బార్థసారథీ. 110

చ. నిజముగు తత్త్వమెట్టిదని నిక్క మెఱుంగఁ బల్కెను వాగురుండు నీ
భజనముఁ జేయఁగల్గిన భక్తయుఁ గల్గెను, భాగ్యసంబునన్
నిజముగఁ గృష్ణుడౌ జూమి, నేనెఱిఁగితి, నీవు, శేష మీ
యజముఖ సర్వలోకములటంచును మాధవ, పార్థసారథీ. 111

చ. పరులను జూచి నవ్వెదరు, పల్కుచు దోషములెంచుచుందు రా
దరమిసుమంత లేక, యొకదారుణవృత్తిని, పేదసాదులం
దరుముచు, బాధపెట్టుదురు, దైవము నైనను లెక్కచేయ రో
పరమపవిత్ర! యేమనుచుఁ బల్కుదు, మర్త్యులు పార్థసారథీ.

చ. గతమున కేమి చింతిలఁగ నాగలకార్యము కాదిపో పుడా
సతతముఁ గార్యచింతవల సద్గుణుఁగానక యుంట, యెప్పు నా
వితథమనోవికారములు విస్మృతినొందిన విద్య, వచ్చు నా
గతియని నిన్నుఁ గొల్వక యుకల్గునె, మోక్షము, పార్థసారథీ.

చ. పతితుఁడ, భక్తిహీనుఁడను, బంధితమానిని, దీర్ఘకోపుఁడన్,
కృతము నెఱుంగ నెన్నఁడును, గిల్బిషచేష్టలఁ బొద్దుపుచ్చెదన్
సతతముఁ బాపవర్తనుఁడ, సాధువిమానము నుంబొనర్చెదన్
వితగను గాలమిట్లుచనె వేసరి చేరితిఁ బార్థసారథీ. 114

చ. మొకమున సుద్దపట్టెలను బూసిచి, కన్గొన వైష్ణవుండుగా
నితిన వాక్యంబు బరులనిందఁ జేయుచు సక్కి నీల్గుచున్
బకబకనవ్వుచున్, నొసటఁ బల్మరుఁ బెద్దల నెక్కిరించుచున్ ·
గకవికగాఁగఁ బుచ్చితిని కాలము మూర్ఖతఁ బార్థసారథీ. 115

చ. నొసలును బత్తుఁడున్ వృకము నోరనుసామెత సార్థకంబుగా
బసగలమాటలాడెదరు పాపపుఁజింతలె మానసంబునన్
మిసమిసలాడుచుండుఁ గద, మిక్కిలి ముష్టిఫలంబు లోపలన్
విసమె, మొసంగఁ బోయినను విశ్వజనావన, పార్థసారథీ. 116

చ. వినయముతోడఁ గొల్చెదను విశ్వజనావను, వేదవేద్యునిన్
సనకసనందనాదిముని సన్నుతపాదపయోజయుగ్మునిం
గనుపడకుండ సర్వమును గల్పనఁ జేయుచునుండు వానినిం
గనుఁగొన నెంతు నేనిపుడు గాంక్షలు దీరఁగఁ బార్థసారథీ. 117

ఉ. కాలము చాలఁబోయె, నిఁకఁ గల్గిన కాలము కొంచెమయ్యె నా
కాలుఁడు జాలభీషణుఁడు గట్టిగ శిక్షలఁ జేయునన్నిఁకన్
జాలు సుఖంబు లల్పములు, చక్కఁగ నీదయఁ గూర్చి, వేగమే
పాలనఁ జేయుమయ్య, యతిపాపుఁడ, భీతుఁడఁ బార్థసారథీ. 118

ఉ. శ్రీయును వాణియుం, గలసి చెంగట నృత్యముఁ జేయఁగావలెన్
హాయిగ సర్వభోగముల హర్నిశముం గలిగింపఁగావలెన్
మాయలు లేక పుత్త్రులును మానినియున్ముదమందఁగా వలెన్
మాయను గెల్వఁగావలెను, మాధవ! నీదయఁ బార్థసారథీ. 119

చ. క్షితిసయనాబ్జజాతశశి కీలితహాయనశకాబ్దమందు నీ
శతకము వ్రాసినీచరణ సన్నిధియుంచితి, నాబ్జజాతరమై
యతులితమోదముం గొలుపనార్యజనాదృతినొందఁజేయుమీ
శ్రితజనకల్పభూజ! సురసేవిత! మాధవ! పార్థసారథీ. 120

ఇయ్యది శ్రీమత్తిరుమల కొండూరి వేంకట

తిరుమలాచార్య కృతము.

పార్థసారథిశతకము.

సంపూర్ణము.

13524